తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 195
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
శుక్రవారం 23-02-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009

## కొలువు దీరిన సమ్మక్క, సారమ్మ




**జయభేరి, వరంగల్, ఫిబ్రవరి 22**

రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర ఈ ఏడాది వైభవంగా జరుగుతోంది. జాతరలో మొదటిరోజైన బుధవారం సారలమ్మ గద్దెకు చేరుకోవడంతో మేడారం భక్తిపారవశ్యంతో ఊగిపోయింది. ఇక సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి గద్దెపైకి స్వాగతించేందుకు మేడారం ఒళ్లంతా కళ్లు చేసుకుని ఎదురుచూస్తోంది. తరలివచ్చిన సారలమ్మ బుధవారం అర్ధరాత్రి 12.12 గంటలకు గద్దెను అలంకరించింది. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు తరలివచ్చి మేడారం గుడి వద్ద సారలమ్మకు స్వాగతం పలికారు. సారలమ్మను దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే కన్నెపల్లికి భక్తజనం పోటెత్తింది. పూజల తరువాత కన్నెపల్లి నుంచి 16 మంది ఆడబిడ్డలు సంప్రదాయం ప్రకారం డోలి విన్యాసాలతో తరలివచ్చి తల్లీబిడ్డలైన సమ్మక్కసారలమ్మ కొలువుదీరే గద్దెలపై ముగ్గులు పెట్టి కంకవనానికి కంకణాలు కట్టారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే కన్నెపల్లి

..మిగతాది 2 లో

## ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్లను నిలిపివేత

» భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ.. ఎలన్ మస్కు చెందిన సంస్థ వెల్లడి



**జయభేరి, న్యూఢిల్లీ ఫిబ్రవరి 22**

సోషల్ మీడియా ఎక్స్ (ట్విట్టర్)కు చెందిన కొన్ని అకౌంట్లను నిలిపివేయాలని కోరుతూ భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఆ సంస్థ తెలిపింది. ప్రత్యేకమైన అకౌంట్ల నుంచి జరిగే పోస్టులను కూడా ఆపేయాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నట్లు ఎలన్ మస్కు చెందిన సంస్థ వెల్లడించింది. ఎలన్ మస్కు సంస్థ చేసిన ఆరోపణలపై భారత ప్రభుత్వం ఇంకా స్పందించలేదు.ఎక్స్కు చెందిన గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ అకౌంట్లో ఈ పోస్టు చేశారు. భారత ప్రభుత్వ ఆదేశాలను మస్క్ కంపెనీ

..మిగతాది 2 లో

## ఒకటో తేదీన జీతాలు అన్నారు ఎక్కడండి..!



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 22**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. అధికారంలోకి రాగానే ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి.. 22 రోజులు గడుస్తున్నా జీతాలు రాక అంగన్వాడీలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 'ఉద్యోగులు నెలంతా పని చేసి జీతం కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం వెంటనే స్పందించి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సమగ్ర శిక్ష, కేజీబీవీ సిబ్బందికి జీతాలు చెల్లించాలి.' అని ట్విట్టర్ వేదికగా డిమాండ్ చేశారు.అలాగే,

..మిగతాది 2 లో




## మరో రెండు గ్యారంటీల అమలు

» 27 లేదా 29వ తేదీన ప్రారంభం
» గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు
» విధి విధానాలపై కేబినేట్ సబ్ కమిటీతో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి సమీక్ష

**జయభేరి, జయభేరి, హైదరాబాద్ :**

గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచన ప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క తో కలిసి కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారుడు శ్రీ వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించే మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే పథకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు మరో రెండు గ్యారంటీలుగా గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ రెండు పథకాల అమలుకు సంబంధించిన ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. ప్రజా పాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ

..మిగతాది 2 లో

## కేజ్రీవాల్ కు ఈడీ మరోసారి సమన్లు




**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుంచి ఏడోసారి సమన్లు అందాయి. ఢిల్లీ లిక్కర్ ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని కేజ్రీవాల్ ను ఆదేశించింది. సమన్లు చట్టవిరుద్ధమని, ఈ వ్యవహారం ప్రస్తుతం కోర్టులో ఉందని ఆయన పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ సోమవారం ఈడీ చేసిన ఆరో పిలుపును ఆయన దాటవేశారు. అయితే ఫిబ్రవరి 2, జనవరి 19, జనవరి 3, డిసెంబర్ 21, నవంబర్ 2 సమన్లను కూడా కేజ్రీవాల్ దాటవేశారు.గతంలో ఇచ్చిన హామీలను సాకుగా చూపి సమన్లను పట్టించుకోని కేజ్రీవాల్ దర్యాప్తు సంస్థకు సహకరించేందుకు

..మిగతాది 2 లో

## కూలిపోయిన బంగారు గని.. 23 మంది మృతి



**జయభేరి, న్యూ డిల్లీ, ఫిబ్రవరి 22:**

సెంట్రల్ వెనిజులాలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న ఓపెన్ పిట్ బంగారు గని ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 23 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఆంగోస్తురా మునిసిపాలిటీలో మంగళవారం ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుల్లా లోకా అనే ప్రాంతంలోని గనిలో గోడ కూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.ఇప్పటి వరకు 23 మంది మృతదేహాలను వెలికి తీశామని, మరో 11 మంది గాయపడినట్లు తెలిసిందని బొలివర్ రాష్ట్ర గవర్నర్ ఏంజెల్ మార్కానో అక్కడి మీడియాకు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై వెనిజులా ప్రెసిడెంట్ నికోలస్ మదురో స్పందించారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలాల కింద ఉన్నవారిని గుర్తించి, రక్షించాలన్నారు. సివిల్ డిఫెన్స్ బృందాలను ఇప్పటికే పంపామని తెలిపారు. బొలివర్ గవర్నర్ ఏంజెల్ మార్కానోతో మాట్లాడి, సహాయక చర్యలపై ఆరా తీసినట్లు ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

## కొత్త నోటిఫికేషన్.. మరి పాతోళ్ల సంగతేంటీ




**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 22 :**

న్నికల్లో హామీ ఇచ్చినట్టుగానే కాస్త అటు ఇటు తేదీలతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో గ్రూప్1 పోస్టుల భర్తీకి సోమవారం సాయంత్రం ప్రకటన విడుదల చేసింది. కొన్ని పోస్టులు పెంచి మొత్తం 563 పోస్టులతో టీఎస్ పీఎస్ సీ నూతన ప్రకటన జారీ చేసింది. ఈ ఉద్యోగాలకు సంబంధించి ఫిబ్రవరి 23 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుంది. మార్చి 14న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగుస్తుంది.. ఈ దరఖాస్తులను ఆన్లైన్ విధానంలోనే టీఎస్ పీఎస్ సీ(స్వీకరిస్తుంది. నిరుద్యోగులు ఎంతగానో ఎదురుచూస్తున్న వేళ టీఎస్ పీఎస్ సీ ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో వారిలో కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయి.భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఆధ్వర్యంలో గత ఏడాది ఏప్రిల్ నెలలో 503 పోస్టులు భర్తీ చేస్తూ

..మిగతాది 2 లో

## దారి తప్పిన పవన్ గాలులు.. చంద్రబాబుతో పొత్తులు...

6

2లో



## కరెంట్ కట్ చేస్తే.. సస్పెండ్

» విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 22**

రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని

..మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మరో రెండు గ్యారంటీల అమలు

రూ.500కు గ్యాస్ సిలిండర్ అందించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా.. ఏజెన్సీలకు చెల్లించాలా..? అందుకు ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే లబ్ధిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలని, ప్రజలకు అనువైన విధానాన్నిఅనుసరించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరపున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అనుమానాలు అపోహలకు తావు లేకుండా గృహ జ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని సీఎం విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు నెంబర్లు, కనెక్షన్ నెంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలని సీఎం సూచించారు. విద్యుత్తు బిల్లు కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్నింటా ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్తు శాఖ తగినంత ప్రచారం కూడా చేపట్టాలన్నారు. తప్పులను సవరించుకున్నఅర్హులందరికీ తదుపరి నెల నుంచి ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. అర్హులందరికీ ఈ పథకంలో లబ్ధి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం స్పష్టం చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## కరెంట్ కట్ చేస్తే..

చెప్పారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తు శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. సచివాలయంలో గృహజ్యోతి, రూ.500కే సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్ కో జెన్ కో సీఎండీ రిజ్వీ సమాధానమిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చు తగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు. అలా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమాచారం తమకు ఉందని సీఎం హెచ్చరించారు. ఎక్కడైనా అయిదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్తు అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ పీక్ సీజన్కు సరిపడేంత విద్యుత్తును అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకుంది. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయింది.

## మరి పాతోళ్ల సంగతేంటీ


నిర్ణయం తీసుకుంది. ఉద్యోగాలకు సంబంధించిన ప్రకటన కూడా విడుదల చేసింది. ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మూడు లక్షల 50 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఏడాది అక్టోబర్ నెలలో టీఎస్ పీఎస్ సీ గ్రూప్ 1 కు ప్రాథమిక పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు రెండు లక్షల 80 వేల మంది హాజరయ్యారు. ప్రాథమిక పరీక్షకు సంబంధించి ఫలితాలు విడుదలైనప్పటికీ.. ప్రశ్న పత్రం లీక్ కారణంగా గ్రూప్ - 1 ప్రాథమిక పరీక్ష రద్దు చేస్తున్నట్టు బోర్డు ప్రకటించింది. దీంతో మళ్లీ అదే ఏడాది జూన్ నెలలో గ్రూప్ - 1 ప్రాథమిక పరీక్ష నిర్వహించారు. అప్పట్లో పలువురు అభ్యర్థులు హై కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థుల వాదనతో ఏకీభవించిన హైకోర్టు పరీక్ష నిర్వహణలో నిబంధనలు పాటించలేదని, లోపాలు దారుణంగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేసింది.. పరీక్ష రద్దు చేయాలని బోర్డును ఆదేశించింది.. అప్పుడు భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉండటంతో టీఎస్ పీఎస్ సీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈలోపు ఎన్నికలు జరగడం, ప్రభుత్వం మారడంతో.. గతంలో టీఎస్ పీఎస్ సీ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఎన్నికలకు ముందు చెప్పినట్టుగానే పాత నోటిఫికేషన్ రద్దు చేసి.. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. గత ప్రకటనలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కూడా.. ప్రస్తుత నోటిఫికేషన్ లో దరఖాస్తు చేసుకోవాలని టీఎస్ పీఎస్ సీ( ప్రకటించింది. గతంలో ఫీజు చెల్లించిన వారు.. ఇప్పుడు చెల్లించాల్సిన అవసరం లేదని.. నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు మాత్రమే ఫీజు చెల్లించాలని సూచించిందిఇక తాజా ప్రకటనలో ప్రభుత్వం 563 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14 వరకు టీఎస్ పీఎస్ సీఅధికారిక వెబ్ సైట్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. మార్చి 23 నుంచి 27 వరకు దరఖాస్తు ఎడిట్ చేసుకునే సౌలభ్యం ఉంది. మే లేదా జూన్ నెలలో ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తారు. ఫలితాల వెల్లడి అనంతరం సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో తుది పరీక్ష నిర్వహిస్తారు. ప్రాథమిక పరీక్షకు వారం రోజుల ముందు హాల్ టికెట్లు అందుబాటులో ఉంచుతారు.గ్రూప్ - 1 కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయోపరిమితిని ప్రభుత్వం పెంచింది. వయోపరిమితిని 44 నుంచి 46 సంవత్సరాలకు పెంచింది. ఇక సామాజిక వర్గాల ప్రకారం కూడా వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఎన్నికలకు ముందు వయోపరిమితి సడలింపు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో టీఎస్ పీఎస్ సీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. మరోవైపు ఇటీవల బడ్జెట్ లో కూడా టీఎస్ పీఎస్ సీకి ప్రభుత్వం భారీగానే నిధులు కేటాయించింది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను పునరావృతం చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుదిట్టంగా ఉద్యోగాల భర్తీలో అడుగులు వేస్తోంది.

## ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్లను నిలిపివేత

తప్పుపట్టింది. ఆ చర్యలతో ఏకీభవించడం లేదని ఆ కంపెనీ తెలిపింది. భావ స్వేచ్ఛ పేరుతో పోస్టులను విత్హెల్డ్లో పెట్టడం సరికాదు అని ఎక్స్లో ప్రకటన చేశారు. కానీ భారత ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోనున్నట్లు ఆ ట్వీట్లో చెప్పారు. సర్కారు ఆదేశాల ప్రకారం కేవలం ఇండియాలో మాత్రమే కొన్ని అకౌంట్లు, పోస్టులను హోల్డ్లో పెట్టనున్నట్లు ఎక్స్ వెల్లడించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నా.. ఆయా పోస్టులకు భావ స్వేచ్ఛ వర్తిస్తుందని ఆ కంపెనీ తెలిపింది.ప్రభుత్వ ఆదేశాలను ఛాలెంజ్ చేస్తూ దాఖలైన పిటీషన్ ఇంకా పెండింగ్లోనే ఉన్నట్లు ఎక్స్ చెప్పింది. తమ పాలసీ ప్రకారం నిషేధిత యూజర్లకు నోటీసులు ఇచ్చినట్లు కూడా ఎక్స్ వెల్లడించింది. న్యాయపరమైన అవరోధాలు ఉన్న కారణంగా.. ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను పబ్లిష్ చేయడం లేదని ఎక్స్ తెలిపింది. పారదర్శకత ఉండాలంటే ఆ అంశాలను పబ్లిక్ చేయాల్సి ఉంటుందని, సమాచారాన్ని ఇవ్వకపోవడం బాధ్యతారాహిత్యం అవుతుందని, న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఎక్స్ తన ప్రకటనలో తెలిపింది.

# దారి తప్పిన పవన్ గాలులు.. చంద్రబాబుతో పొత్తులు...

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల కంటే భిన్నంగా ఉంటాయి అనడంలో ఇది ఒక మంచి ఉదాహరణ. తాజాగా ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీతో జనసేన పొత్తు పెట్టుకుని 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తపనతో ఇరు పార్టీలు కాలు దువ్వుతున్నాయి. నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలపై 'జయభేరి' సగర్వంగా అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ..**



**జయభేరి, హైదరాబాద్ :**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలో క్రేజ్ సంపాదించుకొని తన అన్న చిరంజీవి రాజకీయ జీవితాన్ని నెమరు వేసుకుంటూ రాష్ట్ర రాజకీయాల్లో పూర్తిగా అవినీతి రహితంగా మార్చాలని ఉద్దేశంతో తాను సంపాదించుకున్న ఇమేజ్ ని కాసులని తన పార్టీ ఖాతాలో వేసుకుంటూ 2014 ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలనుకుని పోటీ చేయలేకపోయారు.. ఇక 2019లో పోటీ చేసి మరి ఓడిపోయి కంగు తిన్నారు.... అసలు రాజకీయాలకు నేను పనికి వస్తాన రానా అని మీమాంసలో జనసేన ని తన మనసు మార్చుకున్నాడు ఏమో సీఎం పదవిని పక్కన పెట్టి చంద్రబాబు సీఎం అవ్వాలని అందుకు నేను టిడిపితో కలిసి పొత్తు పెట్టుకుని పని చేస్తానని ముఖ్యమంత్రి జగన్ గద్దె దింపడమే లక్ష్యంగా అడుగులేస్తూ తడబడుతూనే 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో నానా యాతనలు పడుతున్నాడు... రాజకీయాల్లో గెలుపోటములు సహజమే కానీ పవన్ కళ్యాణ్ గెలిచింది ఎక్కడ ?

జనసేన ని ఎప్పుడు ఓటమి వెంటాడుతూనే ఉంది. అందుకే తాజాగా పవన్ కళ్యాణ్ ఒక స్టేట్మెంట్ రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి.. రాజకీయాల్లో డబ్బులు ఖర్చు పెట్టకుండా గెలవడం అంటే అసాధ్యం అలా అని డబ్బులు ఖర్చు పెట్టమని చెప్పట్లేను కానీ కనీసం భోజనాల ఖర్చయినా పెట్టకపోతే ఎలా ?రాజకీయాల్లో మనం గెలుస్తాం అంటూ తప్పుడు మాటలు వల్లించాడు.. ఎలక్షన్ కమిషన్ ఇన్ని లక్షల వరకు ఖర్చు పెట్టుకోవచ్చు అని చెబుతున్న నేపథ్యంలో ఖచ్చితంగా డబ్బులు ఖర్చు పెట్టాల్సిందే అనే విషయాన్ని నిజాన్ని చాలా రోజులకు వంట పట్టించుకున్నాడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్...

ఇక 2014లో పోటీ చేయలేక 2019లో ఓటమిని జీర్ణించుకోలేక 2024లో ఎలాగైనా గెలవాలని భీమవరం నియోజకవర్గంలో మరి ఇల్లు కొనుక్కొని తిష్ట వేస్తూ కొత్తకొత్త మాటలు మాట్లాడుతూ రాజకీయాల్లో ముద్దిలేని బంగారంగా ఎక్కడ కుదురుగా కూర్చోకుండా స్థిమితం లేకుండా దీర్ఘకాలిక ఆలోచన సరళి పూర్తిగా మందగించిపోయి రాష్ట్ర రాజకీయాల్లో తానుక అటు ఇటు గాని వ్యక్తిగా ఉన్నాడనేది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం. కానీ 2024 ఎన్నికల్లో ఎలాగైనా జగన్ ని ఓడించాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడుతో పొత్తు పెట్టుకుని కేంద్రంలో బీజేపీతో వంద కాగుతూ మొత్తానికి సీఎం జగన్మోహన్ రెడ్డిని గద్దెదించాలని పథక రచనలు చేస్తూ దైవభక్తి అంతంతగా ఉన్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన చేతులకు కూర్మా నాగబంధం అనే ఈ రెండు ఉంగరాలను చేతికి తగిలించుకొని తన రాజకీయ జీవితాన్ని మొదలెట్టబోతున్నాడు అనేది ఆయన మాట్లాడుతున్నంత సేపు ఆయన కూర్చున్న మీటింగ్లో జనసేన ని సైనికులు ఆయన చేతి వేలు ఉంగరాన్ని చూస్తూ ఉండిపోయారట...

కూర్మ ఉంగరం ధరించడం వలన అభిప్రాయం సిద్ధించే యోగం కలుగుతుందని వృద్ధి అధికారం ప్రజాకర్షణ ఎక్కువగా లభిస్తాయని ఒక నమ్మకం. అంటే ప్రజాకర్షణ ఎలాగూ పవన్ కళ్యాణ్ కు ఉండనే ఉంది సిద్ధించే యోగం వృద్ధి అధికారం ఈ మూడే కలగాలని కోరుమావతారంలో ఉన్న బంగారు ఉంగరాన్ని చేతివేళ్లకు తగిలించుకున్నాడు పవన్ కళ్యాణ్. అలాగే మరొక ఉంగరం నాగబంధం ఉంగరం ఈ ఉంగరం ధరించడం వలన సత్ఫలితాలు మహిమాన్వితమైన శక్తి తనకోసం అవుతుందనే ఉద్దేశంతో ఎవరు చెప్పారు ఏమో తెలియదు గానీ తన జీవితం లో అధికారం దక్కదేమో అనే భయంతో ఇలా ఉంగరాల రాజకీయం చేస్తున్న బొంగురాల హీరోని భీమవరం ప్రజలు గట్టెక్కిస్తారో..? పాతి పెడతారో? రాష్ట్ర ఎన్నికల లో ఓటు వేసే ప్రజలే నిర్ణయించాలి.

అధికారంలోకి రావాలని 2014లో జనసేన అని రాష్ట్ర రాజకీయాల్లో ప్రవేశించి పోటీ చేస్తానని పోటీ చేయకుండానే కనీసం పార్టీకి తగిన నాయకులు దొరకక అయోమయంలో పడి ఆ ఐదు సంవత్సరాల కాలాన్ని వృధా చేసుకున్నాడు. 2019 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో రెండు స్థానాల్లో పోటీ చేసి రెండు స్థానాల్లోనూ ఓటమిని చవి చూశాడు. తనకున్న ఇమేజ్ అభిమానుల తాకిడి ఓట్లు వచ్చేసరికి ఓట్లు వేయడంలో ఆ అభిమానులు ఎవరు పవన్ కళ్యాణ్ ని సీఎం గా చూడలేకపోయారు... గతంలో పవన్ కళ్యాణ్ తానే సీఎం గా కావాలని నేనే సీఎం గా మీ ముందుకు వస్తాను ఒక అవకాశం ఇవ్వండి అని చెప్పుకొచ్చిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట మారుతుంది అడుగులు తడబడుతున్నాయి పయనం దారి తప్పుతోంది అని అనడానికి టిడిపి తో పొత్తు పెట్టుకోవడమే... ఇక టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కొన్నిఏళ్లుగా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ముసలిదానానికి మళ్లొకసారి ఆంధ్రప్రదేశ్కు సీఎం గా చేసి తన ఈగోను సాటిస్ఫాక్షన్ చేసుకోవాలని తహతలాడుతున్నాడు... చంద్రబాబు పథక రచనలు పవన్ కళ్యాణ్ బుక్ అయిపోయాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు.

నిజానికి పవన్ కళ్యాణ్ ఒంటరిగా పోటీ చేస్తాడని ఆయన అభిమానులు బాగా ఆశపడ్డారు. అభిమానుల ఆశలను మరింత రెట్టింపు చేసే లాగిన కచ్చితంగా నేనే సీఎం గా పోటీ చేస్తా నన్ను మీరు ఆశీర్వదించండి ఒకే ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి అంటూ నాటి జగన్ అన్న మాటలనే పదేపదే వల్లిస్తూ ఎలాగైనా అధికారం రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాడు. కానీ కాలగమనంలో చంద్రబాబు చేసిన పాపాలకు జైలుకు వెళ్లడం ఆయన పరామర్శించేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ సానుభూతితో మొత్తానికి తన పార్టీని టిడిపిలో కలిపి వేశాడు... ఇక్కడే పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితం ప్రశ్నార్థకంగా మారిపోయింది.ప్రతి అంత ఆశ మాషిమనిషి కాదు..ఎన్నో వడిదుడుకులను దిగమింగుకొని ఎన్నో ముళ్ళకంచెలను దాటి సీఎంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏలుతున్న మొండి ఘటం వైయస్సార్ తనయుడు జగన్మోహన్ రెడ్డి... తన జీవితం ముందు ఇలాంటి పొత్తులు జిత్తులు ఏవి చెల్లవ అనేది ఆంధ్ర జనం అప్పుడప్పుడు టిడిపి నేతలకు చుక్కలు చూపిస్తున్నారు...

ఇక పవన్ కళ్యాణ్ భీమవరానికి ఎప్పుడు రాకుండా ముచ్చటగా మూడోసారి వచ్చి ఇక్కడే ఇల్లు తీసుకుంటాను, భీమవరం ప్రజలకి అందుబాటులో ఉంటాను, నాకు ఒక్కసారి అవకాశం కల్పించండి, నేను మీకు తోడుగా ఉంటాను... అనే మాటలు భీమవరం నియోజకవర్గ ప్రజలు నమ్ముతారా? గత రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో ఓటమిని చవిచూసిన పవన్ కళ్యాణ్ పోయి టిడిపి చంద్రబాబు నాయుడుతో పొత్తు పెట్టుకుంటే నిలబడగలడా? గెలవగలడా? అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. ఎందుకంటే చంద్రబాబు ఎత్తులు, జిత్తులు పై ఎత్తులు అంతగా పవన్ కళ్యాణ్ కు అర్థం కావు, అంత వయసు లేదు. ముసలితనాన్ని కూడా అధికారం కోసం వెంపర్లాడే ఆ వ్యక్తికి నవతరం నాయకుడిగా జనసేనకి ఎంతో రాజకీయ జీవితంలో చాలా పెద్ద అడ్డుగీత ఉంది. దాని దాటుకొని చంద్రబాబుతో జతకట్టి అధికారం పొందాలనుకునే పవన్ కళ్యాణ్ ఆశలు నిరాశగా మిగలడానికి ఎంతో దూరం కూడా లేదు.. చేతికి ఉంగరాలు ధరించినంత మాత్రాన నాగబంధం కూర్మావతార ఉంగరాలు అధికారాన్ని తెచ్చి పెడతాయి అనుకుంటే అంతకంటే వెర్రితనం మరొకటి ఉండదు... ఉంగరాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రజాస్వామ్యంలో మూర్ఖత్వం... ఎన్నడూ ధరించని ఉంగరాల సోగ్గాడు పవన్ కళ్యాణ్ ఉంగరాలు ధరించి అందరిని ఆకర్షించుకునే ప్రయత్నం చేశాడు.. అవి రాజకీయాల్లో అధికారం ఎలాగైనా సంపాదించుకోవడానికి ఇలాంటి ఉంగరాలు పెట్టాలని ఆయనకు ఏ నాయకుడు చెప్పాడో ఏమో తెలియదు కానీ మొత్తానికి దేవుడి మీద భారం పెట్టుకుని ప్రజాక్షేత్రంలో తన జీవితాన్ని పరీక్షించుకుంటున్న పవన్ కళ్యాణ్ జగన్ ముందు అధికారం దక్కించుకోగలడా? జగన్ అంటే మామూలు వ్యక్తి కాదు అతను ప్రభంజనం.. ఐదేళ్లు అధికారంలో ఉన్న సీఎం మరో ఐదేళ్లు అధికారంలో రావ డానికి ఎన్ని ప్రయత్నాలు అయినా చేసుకుంటాడు. ఎంత దూరమైనా వెళ్తాడు.. ప్రతిపక్షంలో కూర్చున్న టిడిపి అసలే రాజకీయ ఖాతా తెరవని జనసేన ని రెండు దొందూ దొందే అన్నట్టుగా రాజకీయ వ్యవహార శైలి చూస్తుంటే ఆంధ్ర ప్రజలు మరొక్కసారి జగన్కే అధికారం కట్టబెట్టే ఆలోచనలో ఉన్నారనే విషయం స్పష్టంగా తెలుస్తోంది... ఇదే గనక నిజమైతే జగన్ మరొకసారి అధికారంలోకి వస్తే అటు టిడిపి ఇటు జనసేన అని రెండు మూట మూల సర్దుకోవాల్సిందే...



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

## సమ్మక్క, సారమ్మ

సారలమ్మ గుడి వద్ద డోలి విన్యాసాలు, తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి పరిషత్, సారలమ్మ యువజన సంఘం బృందాల సారథ్యంలో కళా ప్రదర్శనలు కొనసాగాయి. అదే సమయంలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సహా ఇతర పూజారులు సారలమ్మ గుడిలో వారి ఆచార సంప్రదాయాలను ఆచరించారు. కన్నెపల్లిలో ఇల్లిల్లూ ఆడబిడ్డకు మంగళహారతులు పట్టారు. అక్కడి నుంచి జంపన్న వాగు చేరుకున్నారు...వాగుపై వంతెన ఉన్నా వారి సంప్రదాయం ప్రకారం వాగులోంచే సారలమ్మను తీసుకురావడం ఆనవాయితీ. జంపన్నవాగు నుంచి బయల్దేరిన సారలమ్మకు మేడారంలో పగిడిద్దరాజు, గోవిందరాజుల వడ్డెలు ఘనస్వాగతం పలికారు. కన్నెపల్లి నుంచి మేడారానికి దాదాపు మూడు కిలోమీటర్ల పొడవునా దారికి ఇరువైపులా జనం పోటెత్తారు.శివసత్తుల పూనకాలతో జాతర మార్మోగింది. ఎదురుకోళ్లు సమర్పిస్తూ, ఒడిబియ్యం చల్లుతూ, కొబ్బరికాయలు కొడుతూ జనం సారలమ్మకు నీరాజనం పలికారు. సారలమ్మ మేడారం గుడిలోకి చేరగానే ఆదివాసీ సంప్రదాయ విన్యాసాలతో డోలి మోతలు, కొమ్ము బూరల నాదాలతో దద్దరిల్లాయి. పూజలు నిర్వహించిన అనంతరం సారక్కను మేడారం గద్దెపై ప్రతిష్టించారు. మహాజారతలో రెండోరోజు ఫిబ్రవరి 22న సమ్మక్క తల్లి సాయంత్రం గద్దెపైకి వచ్చింది. మొదటగా గిరిజన పూజారులు మేడారం సమీపంలోని చిలుకల గుట్టకు వెళ్ళి వెదురు కర్రలు తీసుకొచ్చి గద్దెలపై పెట్టి పూజిస్తారు. ఆ తర్వాత సమ్మక్క పూజా మందిరం నుంచి పసిడి కుండలను తెచ్చి గద్దెలపై నెలకొల్పుతారు. తర్వాత మళ్ళీ చిలుకల గుట్టకు వెళ్తారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చే మహాఘట్టం మొదలవుతుంది. తల్లి రూపాన్ని చేతపట్టుకున్న మరుక్షణమే ప్రధాన వడ్డె తన్మయత్వంతో పరుగు పరుగున గుట్ట దిగుతాడు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వన దేవతకు ఆహ్వానం పలుకుతారు. సమ్మక్క రాకతో మేడారం మొత్తం శివసత్తుల పూనకాలతో హోరెత్తి ఊగిపోతుంది. దారి పొడవునా భక్తుల జన ప్రవాహం సాగుతుంది..అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా జంతు బలులు ప్రారంభమవుతాయి. కుంకుమ భరణిని గద్దెలపైకి చేర్చిన తర్వాత మహా జాతర లాంఛనంగా ప్రారంభమవుతుంది. జాతర సందర్భంగా ఆర్టీసీ బస్సులు అమ్మవార్ల గద్దెలకు అతి సమీపంలోకి వెళ్తాయని, భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా వనదేవతలను దర్శించుకోవాలని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కోరారు. అధికారులంతా ఎప్పటికప్పుడు ఏర్పాట్లు దగ్గరుండి పరిశీలిస్తున్నారు. మరోవైపు మేడారం మహాజాతరపై ప్రధాని నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా తెలుగులో ట్వీట్ చేశారు. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటైన, మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే చైతన్యవంతమైన వ్యక్తీకరణ అయిన ఈ జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు అంటూ పోస్ట్ చేశారు.

## ఒకటో తేదీన జీతాలు

సన్ ఫ్లవర్ పండించిన రైతులు మద్దతు ధర రాకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి ట్విట్టర్ వేదికగా హరీష్ రావు తీసుకొచ్చారు. 'ఈ ఏడాది మద్దతు ధర రూ.6,760 ఉండగా మార్కెట్ లో మాత్రం రూ.4 వేల నుంచి రూ.5 వేలకే రైతులు అమ్ముకుంటున్నారు. ప్రతి క్వింటాలుకు దాదాపు రూ.2 వేలు నష్టపోతున్నారు. గతంలో మా ప్రభుత్వం మార్కెట్ యార్డుల్లో మద్దతు ధరకు రైతుల నుంచి సన్ ఫ్లవర్ కొని రైతులను ఆదుకున్నాం. మీరు వెంటనే అధికారులను ఆదేశించి రాష్ట్ర వ్యాప్తంగా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరకు సన్ ఫ్లవర్ కొని రైతుల ప్రయోజనాలు కాపాడాలని కోరుతున్నాను.' అంటూ ట్వీట్ లో పేర్కొన్నారు. మరోవైపు, సిద్ధిపేట సబ్ స్టేషన్ లో జరిగిన అగ్ని ప్రమాదం విషయంలో సైతం బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య విమర్శ, ప్రతి విమర్శలు సాగాయి. ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఉన్న 220 కేవీ సబ్ స్టేషన్లో ట్రాన్స్ఫార్మర్లు పేలటంతో.. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఒక దాని తర్వాత ఒకటి పేలుతుండటంతో.. భారీ ఎత్తున అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. ట్రాన్స్ఫార్మర్లు పేలిన శబ్దాలతో చుట్టుపక్కల స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ అగ్నిప్రమాదంతో.. సిద్ధిపేట మొత్తం విద్యుత్ నిలిచిపోవడంతో పట్టణమంతా అంధకారం అలుముకుంది. అయితే ఈ ఘటనకు రాజకీయం రంగు పులుముకుంది. విద్యుత్ సరఫరా నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శించాయి. కాంగ్రెస్ ను ఓడించిన సిద్ధిపేట ప్రజలను చీకట్లో మగ్గపెట్టి ఆ పార్టీ పగ తీర్చుకుంటోందంటూ విమర్శలు గుప్పించారు. సిద్ధిపేట పట్టణంతో పాటు 5 మండలాలకు సరఫరా నిలిచిపోయిందంటూ మండిపడుతున్నారు.సబ్ స్టేషన్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుందని తెలియగానే ప్రమాదం జరిగిన ప్రాంతానికి మాజీ మంత్రి హరీశ్ రావు చేరుకున్నారు. చుట్టుపక్కల నుంచి నాలుగు ఫైర్ ఇంజిన్లను తెప్పించి మంటలను అదుపు చేయించారు. దాదాపు మూడు గంటల పాటు సబ్ స్టేషన్ నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. అక్కడి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి మాట్లాడిన హరీశ్ రావు తక్షణం హైదరాబాద్ నుంచి విచారణ బృందాలను పంపించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు సిద్ధిపేటకు చేరుకున్న తర్వాత వాళ్లతో మాట్లాడిన హరీశ్ రావు ఈ ఘటనపై దర్యాప్తు చేయించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.బీఆర్ఎస్ విమర్శలపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ.. అగ్ని ప్రమాదాలు అనుకోకుండా సంభవిస్తాయని వీటికి ఎవరూ కారకులు కారని కౌంటర్ ఇచ్చింది. సబ్ స్టేషన్ లో అగ్నిప్రమాదానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏంటని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల విమర్శలను తిప్పికొట్టిన కాంగ్రెస్.. రెండు నెలల క్రితం వరకు మీ పార్టీయే అధికారంలో ఉందని వారు ఎందుకు నిర్వహణ పట్టించుకోలేదని మండిపడింది.

## కేజ్రీవాల్ కు ఈడీ మరోసారి సమన్లు

తాను సిద్ధంగా ఉన్నానని చెబుతున్నప్పటికీ.. ఆయన సమన్ల సమయాన్ని, అత్యవసరతను ప్రశ్నిస్తున్నారు. ఈడీ చర్యలు రాజకీయ ప్రేరేపితమని, ఢిల్లీలో తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ఆయనను అరెస్టు చేయాలనుకుంటోందని ఆప్ ఆరోపించింది. ఈ కేసుకు సంబంధించి పలుమార్లు సమన్లు జారీ చేసిన కేజ్రీవాల్ గైర్హాజరు కావడంతో దర్యాప్తు సంస్థ ఈ నెల ప్రారంభంలో సిటీ కోర్టును ఆశ్రయించింది.ఢిల్లీ లిక్కర్ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. గోవా సహా వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల ఖర్చుల కోసం ఆప్ ప్రభుత్వం సవరించిన మద్యం అమ్మకాల విధానం నుంచి ముడుపులు తీసుకునేందుకు వీలు కల్పించిందన్న ఆరోపణల చుట్టూ ఈ కేసు తిరుగుతోంది. ఈ కేసులో కేజ్రీవాల్ ను నిందితుడిగా చేర్చనప్పటికీ, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సహా ఇద్దరు సీనియర్ ఆప్ నేతలు అరెస్టులను ఎదుర్కొన్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో మద్యం పాలసీ కేసు ఆప్ నేతలకు తలనొప్పిగా మారింది. ఇప్పటికే ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి జైల్లో ఉండటం, ఏకంగా ముఖ్యమంత్రి పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతుండటంతో ఆప్ పార్టీ నేతలకు ఒకింత భయం పట్టుకుంది.

# తుంకుంట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై
# వీగిన అవిశ్వాసం

- కౌన్సిలర్లు లేకపోవడంతో అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన చైర్మన్, వైస్ చైర్మన్
- కొంతమంది బీఆర్ ఎస్ కు కొమ్ము కాస్తున్నారని కాంగ్రెస్ నేతల ఆరోపణ
- పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యున్ని సస్పెండ్ చేసిన అధిష్టానం




**జయభేరి, ఫిబ్రవరి 22:**

తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు , వైస్ చైర్మన్ పన్నాల వాణిలపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. ఈ నెల 5న చైర్మన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు 11 మంది కౌన్సిలర్లు ప్రకటించారు. కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుంకుంట మున్సిపల్ కార్యాలయం లో ఆర్డీవో శ్యామ్ ప్రకాష్ సమావేశం నిర్వహించారు. ముందుగా చైర్మన్ రాజేశ్వర్ రావుపై అవిశ్వాస తీర్మానం పెట్టగా ఉదయం 11 దాటినా కూడా కౌన్సిలర్లు ఎవరు కూడ హజరు కాలేదు. దీంతో ఈ సమావేశాన్ని మద్యాహ్నం 2 గంటల వరకు పొడిగించారు. అయినా కూడా కౌన్సిల్ సభ్యులు రాకపోవడంతో చైర్మన్ పై పెట్టినఅవిశ్వాసం వీగిపోయిందని ఆర్డీవో శ్యాంప్రకాష్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. అదే విధంగా వైస్ చైర్మన్ పన్నాల వాణిపై పెట్టిన అవిశ్వాసానికి కూడా 12.30 గంటల వరకు సమయం ఇచ్చిన కూడా కౌన్సిల్ సభ్యులు హజరు కాలేదు. దీంతో సమావేశాన్ని మద్యాహ్నం 3 గంటల వరకు పొడిగించగా, అయినప్పటికీ కూడా కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో వైస్ చైర్మన్ పన్నాల వాణిపై పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని ఆర్డివో శ్యాం ప్రకాష్ ప్రకటించారు. అయితే 11 మంది కౌన్సిలర్లు చైర్మన్, వైస్ చైర్మన్లపై పెట్టిన అవిశ్వాసానికి మద్దతు ఇస్తానని మాట ఇచ్చి తప్పుకున్న తూంకుంట మున్సివల్ మొదటి వార్డు కౌన్సిలర్ రాజ్ పుత్ పూజ భరత్ సింగ్ కు వ్యతిరేఖంగా తూంకుంట ప్రధాన రోడ్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కౌన్సిలర్ పూజ భర్త భరత్ సింగ్ ఫోటోలపై దొంగలు అని రాసి తూంకుంట మున్సిపాలిటిలో చావుడప్పు కొట్టుకుంటు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజుయాదవ్, రజిని కౌన్సిలర్లు మాట్లాడుతూ.. పూజ భరత్ సింగ్ తన స్వార్థం కొరకు డబ్బులకు అమ్ముడుపోయి వారికి మద్దతుగా నిలిచాడని ఆరోపించారు. తూంకుంట మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరుగలేదని వారు మండిపడ్డారు. ఇకపై సమావేశాలు ఎలా నిర్వహిస్తారో చూస్తాం అని వారు హెచ్చరించారు.
అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి పూజభరత్ సింగ్ సస్పెండ్ కాగా పార్టీ సిద్ధాంతాలకు వ్యతరేఖంగా పనిచేసిన తూంకుంట మొదటి వార్డు కౌన్సిలర్ రాజ్ పుత్ పూజ భరత్ సింగ్ ను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసిందని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అద్యక్షుడు బిమిడి జైపాల్ రెడ్డి వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీకి కొమ్ముకాస్తు తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీకి నష్టంచేస్తున్నారని తూంకుంట కాంగ్రెస్ పార్టీ నిర్ణయించి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష హోదాలో ఉన్న రాజ్ పుత్ పూజ భరత్ సింగ్ ను మేడ్చల్ నియోజకవర్గ నాయకుల సూచనల మేరకు పార్టీనుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వారు ప్రకటించారు.

## సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పార్ధనలు




**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం పీకే మల్లెపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గాలో దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పార్ధనలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ PACS చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,కుంభం శ్రీశేలం గౌడ్,దండేకార్ ప్రసాద్,ఈరటి మల్లేష్,అక్రమ్ యాదవ్,రమావత్ కొండల్, చింతపల్లి మండల్ యూత్ సిమర్ల కృష్ణ యాదవ్ అరేకంటి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కస్టమర్ సర్వీస్ పాయింట్ రామంతపూర్ లో ప్రారంభం



**జయభేరి, డిండి :**

రామంతపూర్ గ్రామమునందు AGM సన్యాసిరాజు నల్గొండ AO మాడ్యూల్ OBC ఆర్గనైజింగ్ సెక్రటరీ NVT, MPTC శేఖర్ రెడ్డి కలసి ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ 30 వేల వరకు లావాదేవీలు జరుపుకోవచ్చని దేవరకొండ ఎస్బిఐ శాఖ దాదాపు 25 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది కావున ప్రజలు ఖాతాదారులు ఈ యొక్క సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారున్నారు. ఈ కార్యక్రమంలో T బుచ్చిరెడ్డి , CSP పాయింటు నిర్వహించే వారు ఆంజనేయులు, Fos రాజ్ కుమార్, పర్వతాలు, రాములు ఖాతాదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లోచన్ సింగ్ ను అభినందించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ బంజారా భవన్ లో 285 శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో శ్రీ సంతు సేవలల్ మహారాజ్ గుడికి తనవంతుగా 5 లక్షల విరాళాన్ని గుడికి ఇస్తానని వాగ్దానం చేసినందుకు లోచన్ సింగ్ ను దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ప్రత్యేకంగా అభినందించినారు. లోచన్ సింగ్ వెంట మాజీ ఎంపిటిసి బిక్కు నాయక్ మాజీ సర్పంచ్ నేనావత్ నారాయణ నాయక్ తదితరులు ఉన్నారు.

## గుడిలేని తల్లులను గుండె నిండా
## కొలుచుకునే తరుణం

- తెలంగాణ మేడారం జాతర
- ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందింది
- భారతదేశంలో కుంభమేళా తరువాత అత్యంత భారీ సంఖ్యలో ప్రజలు గుమిగూడే జాతర కేవలం సమ్మక్క , సారలమ్మ జాతర మాత్రమే..
- తెగలు, కులాలకు అతీతంగా ప్రజల చేత పూజలందుకునే వనదేవతలు సమ్మక్క-సారక్కలు



**జయభేరి, హైదరాబాద్ :**

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర.. తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర. ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తారు. ఒకప్పుడు మేడారం జాతర అంటే.. గిరిజనులకు మాత్రమే సొంతమైన జాతర.. కానీ ఇప్పుడు మేడారం అందరి జాతర.. ఇక్కడ వనదేవతలను దర్శించుకోవడానికి ఇసుకేస్తే రాలనంతగా జనం వస్తారంటే,కోట్లాదిమంది భక్తులు దర్శించుకుంటారు అంటే అమ్మవార్ల మహత్యం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు.
జంపన్న వాగు గోదావరి నదికి ఉపనది. చరిత్ర ప్రకారం, జంపన్న గిరిజన యోధుడు మరియు గిరిజన దేవత సమ్మక్క కుమారుడు. ఆ ప్రవాహంలో కాకటియన్ ఆర్మీకి వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో అతను మరణించడంతో జంపన్న వాగు తన పేరును తీసుకున్నాడు. జంపన్న వాగు ఇప్పటికీ జంపన్న రక్తంతో గుర్తించబడిన ఎరుపు రంగులో ఉంది (శాస్త్రీయంగా నీటి ఎరుపు రంగు నేల కూర్పుకు ఆపాదించబడింది). జంపన్న వాగు యొక్క ఎర్రటి నీటిలో పవిత్రంగా ముంచడం వారిని రక్షించే వారి దేవతల త్యాగాన్ని గుర్తు చేస్తుందని మరియు వారి ఆత్మలలో ధైర్యాన్ని ప్రేరేపిస్తుందని గిరిజనులు నమ్ముతారు. జంపన్న వాగు వంతెన అని పిలువబడే జంపన్న వాగు పైన నిర్మించిన వంతెన ఉంది.
రెండేళ్లకోసారి మాఘశుద్ధ పౌర్ణమి నాడు భక్తిశ్రద్ధలతో సమ్మక్క సారలమ్మల జాతర కొనసాగుతుంది. కుంకుమ భరిణెను అమ్మవారిగా భావించి పూజించడం కనిపిస్తుంది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా మొదటి రోజు పగిడిద్దరాజు, గోవిందరాజులు మేడారం గద్దెలపైకి చేరుకుంటారు. వీరి రాకతో మేడారం జాతరకు బీజం పడుతుంది. గోవిందరాజులును కొండాయి నుండి, పగిడిద్దరాజును పూనుగొండ్ల నుండి తీసుకువస్తారు.
సారలమ్మను కన్నెపల్లి నుంచి తీసుకువస్తారు. సారలమ్మ గద్దెలపైకి వచ్చిన తర్వాత, తల్లి సమ్మక్కను చిలకలగుట్ట నుండి తీసుకువస్తారు. అందరూ గద్దల పైన కొలువుతీరిన తర్వాత భక్తులంతా మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం తిరిగి అమ్మవారు వన ప్రవేశం చేస్తారు. దీంతో మేడారం మహా జాతర ముగుస్తుంది. ఇదీ మేడారం జాతర విశిష్టత
అతిపెద్ద గిరిజన జాతర మేడారం శ్రీ సమ్మక్కసారక్క వన దేవతల జాతర.అటు దేశానికి,ఇటు రాష్ట్రానికి గర్వకారణమైన మేడారం జాతర ప్రారంభమవుతున్నసందర్భంగా భక్తులందరికీ మేడారం జాతర శుభాకాంక్షలు.



- ఆలేటి రమేశ్
99487 98982


## మీ దగ్గరలోని రేషన్ దుకాణం కి వెళ్లి
## మీ వేలి ముద్ర వేయగలరు

- హన్మంతు శ్రీనివాస్ గౌడ్ డిప్యూటీ తహాశీల్దార్ దేవరకొండ

**జయభేరి, డిండి :**



డిండి మండలం లోని వీరబోయినపల్లి,సింగ రాజుపల్లి గ్రామాల్లోని ఆహారభద్రత కార్డులు కలిగి ఉన్న వినియోగదారుల యొక్క EKYC వేలి ముద్రను eposs మిషన్ నందు నమోదు చేయడం జరిగింది,ఇన్ని రోజులుగా ఈ రెండు గ్రామాల్లో e poss ఆన్లైన్ సేవలు అందుబాటులో లేకపోవడం వలన ekyc చేయలేదు ఇప్పుడు అనుమతి లభించినందున రెండు గ్రామాల్లో ఉన్న 3696 మంది వినియోగదారులు తమ యొక్క ekyc ఉపయోగించుకోవచ్చును ఇందుకుగాను గాను మండలం లోని వివిధ గ్రామాల రేషన్ డీలర్ల తో వీరబోయినపల్లి లో 6 eposs మిషన్ లు సింగరాజపల్లి లో 4 మిషన్ లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 29 ekyc నమోదుకు చివరి తేదీ గా ఉన్నందున మండలంలోని అన్ని గ్రామాల వినియోగదారులు తమ యొక్క ekyc ని మీ దగ్గరలోని రేషన్ దుకాణం కి వెళ్లి మీ వేలి ముద్ర వేయగలరు. దూర ప్రాంతంలో ఉన్న వారు మీకు దగ్గరలో ఉన్న రేషన్ దుకాణం లో ఈ అవకాశం వినియోగించుకోగలరు.





## పారిశుద్ధ కార్మికురాలుకు ఎమ్మెల్యే సన్మానం

**జయభేరి, కాప్రా :**

జిహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికురాలిని(SFA) సన్మానించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. AS రావు నగర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ కి చేందిన మంజుల(SFA) జిహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికురాలు, స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగ ఆమెకు అవార్డు వచ్చింది. అవార్డు వచ్చిన సందర్బముగా ఎమ్మెల్యే ఆమెను సన్మానిచారు. అలాగే శ్రీనివాస నగర్ కాలనీ వారు అందరూకలిసి ఆమెకు రూ.5,000/వేల రూపాయలను బహుమానంగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సంబందిత జలమండలి అధికారులు, కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, సెక్రటరి నాగు, రాంచందర్ గౌడ్, రహీమ్, షేర్ మణెమ్మ, బాలరాజు, శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయభేరి, కాప్రా :**

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్, సినియర్ సిటీజేన్ రూమ్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. AS రావు నగర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేకర్ రెడ్డితో కలిసి డ్రైనేజ్ పైప్ లైన్ పనులను, సినియర్ సిటీజేన్ రూమ్స్ లను ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సంబందిత జలమండలి అధికారులు, కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, సెక్రటరి నాగు, రాంచందర్ గౌడ్, రహీమ్, షేర్ మణెమ్మ, బాలరాజు, శ్రీను తదితరులు పాల్గోన్నారు.


## ఇండ్ ఓ వెస్ డిజైన్స్ లో మేయర్ జక్క దంపతులు



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ కెనరా నగర్ కాలనీ శ్రీ లోగిల్లు రెసిడెన్సి నందు నూతనంగా ఏర్పాటు చేసిన "IndOWes డిజైన్స్" షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు, కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు జావీద్ ఖాన్, కాలానీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖి హనుమాన్ దేవాలయం.. రామాలయం ప్రారంభోత్సవ వేడుకలు



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ రాయంచ కాలనీ యందు నూతనంగా నిర్మించిన పంచముఖి హనుమాన్ దేవాలయం & రామాలయం ప్రారంభోత్సవ వేడుకలలో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసన సభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్ కొల్తూరి మహేష్ కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడే పోచయ్య, బచ్చ రాజు, నాయకులు లేతా కుల రఘుపతి రెడ్డి, బోడిగే కృష్ణగౌడ్, ఆకుల సత్యనారాయణ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్ మల్లాపూర్ లో గురువారం వివాహ వేడుకలో పాల్గొన్న వికారాబాద్ ZP చైర్ పర్సన్ శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కేశంపేట ZPTC శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సునీత మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట ZPTC శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.

**- జయభేరి, హైదరాబాద్**

# దోచుకున్న వాటితో గోవాకు వెళ్లి జల్సాలు

- జల్సాలకు అలవాటు పడి చోరిలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు అరెస్టు చేసిన పోలీసులు
- నిందితుల వద్ద నుండి బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

**జయభేరి, ఫిబ్రవరి 22:**

జల్సాలకు అలవాటు పడి చోరిలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అల్వాల్ పోలీసులు అరెస్టు చేశారు. బండ విజయ్ కుమార్, , కృష్ణ వంశీ, సతీశ్ అనే వ్యక్తులు ముగ్గురు స్నేహితులు. ఇందులో విజయ్ కుమార్ ఇంటీరియర్ గా పనిచేస్తుండగా, కృష్ణ వంశీ అమెజాన్ లో పనిచేస్తున్నాడు. అదేవిధంగా సతీష్ కారు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కాగా వీరు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో చోరీల బాట పట్టారు. ఈ క్రమంలో అద్దెకు కార్లు తీసుకొని మధ్యాహ్న సమయంలో తాళం వేసి ఉన్న ఇండ్లను ఎంచుకునేవారు. ఇక రాత్రి వేళల్లో ఆ ఇళ్లలోకి చొరబడి హ్యాండ్ మిషన్ సహాయంతో డోర్ లాక్ లు కట్ చేసేవారు. ఈ విధంగా ఇప్పటి వరకు పలు ఇళ్లలో చోరీలకు పాల్పడి అందినకాడికి దోచుకెళ్లారు. దోచుకున్న వాటిల్లో కొన్ని తాకట్టు పెట్టి వచ్చిన నగదుతో గోవాకు వెళ్లి జల్సాలు చేశారు. ఇలా బిఎన్ రెడ్డి కాలనీ, చర్లపల్లి, జవహర్ నగర్, మరియు అల్వాల్ ఏరియాల్లో దొంగతనాలకు



పాల్పడ్డారు. కాగా ఈ నెల 21న అల్వాల్ పోలీసులు మచ్చ బొల్లారం సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా స్విఫ్ట్ డిజైర్ కారు ను పోలీసులు తనిఖీలు చేశారు. కాగా కారులో బంగారం, వెండి, ఆభరణాలు, ఓ ల్యాప్ టాప్ ఉండడంతో అనుమానం వచ్చిన పోలీసులు వారిని స్టేషన్ కు తీసుకెళ్లి విచారించారు. దీంతో చోరీల వివరాలను వెల్లడించి దొంగతనాలు చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. కాగా వీరి వద్ద నుండి 32.6 తులాల 1 బంగారు, వెండి ఆభరణాలు, ల్యాప్ టాప్ స్వాధీనం చేసుకున్నట్లు సిఐ రాహుల్ దేవ్ వెల్లడించారు. కాగా నిందితులను చాకచక్యంగా పట్టుకున్న క్రైం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, క్రైం సిబ్బంది విద్యాకర్ రావు, గౌస్ పాషా, రమాకాంత్, రాజశేఖర్, సుధాకర్ లకు రివార్డులు అందచేయనున్నట్లు సిఐ తెలిపారు.

## దేవరకొండ మార్కెట్ కమిటీ SC లకు రిజర్వ్ చెయ్యాలి

- DYJAC చైర్మన్ అడ్వొకెట్ ఎర్ర కృష్ణ జాంభవ్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో DYJAC చైర్మన్ అడ్వొకెట్ ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ దేవరకొండ మార్కెట్ ఏర్పడ్డ కానుండి నేటి వరకు ఒక్క సారి కూడా SC లకు రిజర్వ్ కాలేదని, దీనిపై అనేక సందర్భాలల్లో అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి ఇన్నవించిన ఎలాంటి మార్పు జరగలేదని తెలంగాణ రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డదాని చెప్తున్నా CM రేవంత్ రెడ్డి ఆ దిశగా ఏండ్ల తరబడి వేచి చూస్తున్న దేవరకొండ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు SC లకు మార్కెట్ కమిటీ రిజర్వ్ చెయ్యాలని కోరారు. దేవరకొండ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదం తో అధికామెజారిటితో గెలిచినా MLA బాలు నాయక్ ఈ అంశం పై చోరువా తీసుకోని SC లకు కేటాయించే విదంగా కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దిమడుగు మధు, చాట్ల లింగం, మున్నా, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ లో 285 శ్రీ సంతు సేవలల్ జయంతి వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ బంజారా భవన్ లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తో పాటు దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ ఎంచుకున్న సన్మార్గంలో యావత్ గిరిజన బిడ్డలు నడుచుకోవాలని కోరారు. నాతో పాటు మన గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించామని, ప్రభుత్వమే అధికారంగా సేవాలాల్ జయంతీని అధికారికంగా నిర్వహించారని, సెవాలాల్ జయంతి వేడుకలకు హాజరైన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. గిరిజనులకు పెద్ద పండుగ అయిన సేవాలాల్ జయంతి వారం రోజుల పాటు అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వాన్ని గిరిజనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గుండెల్లో పెట్టుకుంటారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా చేసి ఇక్కడి గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. దేవరకొండ లో అసంపూర్తిగా ఉన్న సేవాలాల్ గుడిని పూర్తి చేయాలన్న బంజారా నాయకుల కోరిక మేరకు ఎమ్మెల్యే బాలు నాయక్ గుడి పూర్తిగా నిర్మాణానికి సహకరిస్తానని, ఆగస్టులో గుడి ప్రారంభం, జాతరను ఘనంగా నిర్వహించుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు.



## ఇసుక లారీ ఢీకొని ఒకరు మృతి

**జయభేరి, టేకులపల్లి :**


టేకులపల్లి మండలంలోఆరో మైలు దగ్గర ఇసుక లారీ ఢీకొని ఒకరు మృతి ఒకరికి గాయాలు. మండలంలోని ఆరో మైలు సమీపంలో బొజ్జయిగూడెం సమ్మక్క సారమ్మ జాతరకు వెళుతున్న క్రమంలో టేకులపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువకులు ఎదురుగా వస్తున్న ఇసుక లారీ ఢీకొని మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. టేకులపల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తెగళ్లపాడు పంచాయతీలోని పడమటి గుంపుకు చెందిన ఇద్దరు యువకులు వాసం సాయి 26 మోకాళ్ళ భద్రం 30 ఇద్దరూ బైక్ పై ద్విచక్ర వాహనంపై బొజ్జాయిగూడెం లో ఉన్న సమ్మక్క సారలమ్మ దర్శనంకు వెళ్తున్న క్రమంలో ఎదురు అతివేగంగా వచ్చిన ఇసుక లారీ వచ్చి ఢీకొనడంతో మోకాళ్ళ భద్రం అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు వాసం సాయి కి రెండు కాళ్లు విరిగడంతో 108 లో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు




**జయభేరి, మేడిపల్లి :**

పోచారం మున్సిపల్ కార్యాలయంలో బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఇంజనీరింగ్ విభాగం యంనం పేట్ సర్వే నంబర్ 137, 138 లో గల డంపింగ్ యార్డ్ లో మంటలు చెలరేగి పొగ వెలువడిన నేపథ్యం లో అందిన ఫిర్యాదు పై తెలంగాణా కాలుష్య నియంత్రణ మండలి వారు సందర్శించి జారీ చేసి నోటీసులో పేర్కొన్న విధంగా చెత్త తరలింపు ప్రణాళిక, చెత్త వాహనాల ద్వర జవహర్ నగర్ డంపు యార్డ్ కి తరలించడం అంచాన వ్యయం 30 లక్షలు, డంపింగ్ యార్డు స్థలానికి MS శిట్ల తో పెన్సింగ్ నిర్మాణంకి అంచనా వ్యయం 50లక్షల అంచనా వ్యయం మొత్తం 80 లక్షల రూపాయలు, శానిటేషన్ డిపార్ట్ మెంటు కు సంబందించిన కృపులు, సున్నం , బ్లీచింగ్, గంపలు గ్లౌజులు తదితర శానిటేషన్ కొనుగోలు 5లక్షల 75 వేల రూపాయలు మొత్తం 85 లక్షల 75వేల రూపాయలను 15వ ఆర్థిక సంఘంనిధుల నుండి కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేద్య నాయక్, కౌన్సిలర్స్ గొంగళ్ళ మహేశ్, బైర హీమ, మెట్టు బల్ రెడ్డి, బలగొని వెంకటేశ్ గౌడ్, బెజ్జ0కి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్ గౌడ్, ఆబ్బవతినీ సరితా, మోటుపల్లి పోచమ్మ, కొ ఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలి AE నరేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ వాణి మున్సిపల్ అదికారులు తది తరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఆలోచన దినోత్సవం

**జయభేరి, ఇల్లందు సింగరేణి :**

సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఇల్లందులో స్కౌట్స్ ఉద్యమ నిర్మాత బేడేన్ పావెల్ జన్మదిన వేడుకలు (వరల్డ్ తింకింగ్ డే) ఘనంగా జరిగాయి. కార్యక్రమములో ముఖ్య అతిధిగా ఏరియా జి.యం జాన్ ఆనంద్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి బేడేన్ పావెల్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సర్వమత ప్రార్థనలు చేసారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. దేశాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా రేయింబవళ్ళు శ్రమిస్తారో, స్కౌట్స్ అండ్ గైడ్స్ సమాజంలోని రుగ్మతలను నిర్మూలించేందుకు కృషి చేయాలని, క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయభావాలు, పెంపొందించుకొని బాలభటులుల సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఉద్బోధించారు. తరువాత బాలభటులు రూపొందించిన గైడ్స్ ప్రదర్శించిన సాహస ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని కొనియాడారు. తదుపరి వివిధ క్యాంపు లలో



పాల్గొన స్కౌట్స్ అండ్ గైడ్స్ వారికీ సర్టిఫికెట్స్ అందించారు. అలాగే సింగరేణి ఎడ్యుకేషనల్ సంస్థ అందించిన ఎన్.సి.సి డ్రెస్ మెటీరియల్ ను అందజేశారు. తదుపరి 10వ తరగతి విధ్యార్ధులతో ముచ్చటించి పరీక్షాసమయంలో ఒత్తిడికి లోనవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకొని కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని తద్వారా తల్లిదండ్రులకు, పాటశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల కరస్పండేంట్ డి.జి.యం. (పర్సనల్) జి.వి.మోహన్ రావు, ప్రధాన ఉపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు,స్కౌట్ మాస్టర్ సంగాల సుధాకర్, గైడ్ క్యాప్టెన్ మేరి, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కే.సాయిస్వరూప్, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి




**జయభేరి, ఇల్లందు సింగరేణి :**

ఇల్లందు సింగరేణిలో పని చేస్తున్న కార్మికుల సమస్యను పరిష్కరించే దిశగా నూతనంగా ఎన్నికైన ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు దృష్టి సారించారు.అందులో భాగంగా ఇల్లందు డిబ్లాక్ లో క్యాజువల్ లేబర్ గా పనిచేస్తున్న కార్మికుల మస్టర్ లకు సంబంధించి ఏరియా జిఎం జాన్ ఆనంద్ తో చర్చించి వినతిపత్రం అందజేశారు.డిబ్లాక్ లో పనిచేస్తున్న కార్మికుల మాస్టర్లు పెంచాలని జిఎంని కోరడం జరిగిందని అయన తెలిపారు.సానుకూలంగా స్పందించిన ఏరియా జిఎం కు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## గొర్రెల పంపిణీ స్కాంలో నలుగురు అరెస్ట్

**జయభేరి, హైదరాబాద్:**



గొర్రెల పంపిణీ కుంభకోణంలో నలుగురిని ఏసీబీ అధికారులు అరెస్టు చేసారు.వీరంతా పశుసంవర్ధక శాఖ అధికారులే. గొర్రెల పంపిణీలో 2.10 కోట్ల స్కాం జరిగినట్లు గుర్తించిన విషయంతెలిసిందే. పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవి, కామారెడ్డి ఏరియా హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య, రఘుపతి రెడ్డి, గణేష్ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసారు.

## ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా కు కన్సల్టెటివ్ కమిటీ మెంబర్ గా Dr. నరాల వరలక్ష్మి

**జయభేరి, హైదరాబాద్ :**


కేంద్ర ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ అఫ్ కన్స్యూమర్ ఎఫైర్స్, ఫుడ్ & పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ నన్ను తెలంగాణ రాష్ట్రానికి ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా కన్సల్టెటివ్ కమిటీ సభ్యురాలిగా నియమిస్తూ సెంట్రల్ మినిస్ట్రీ జారీ చేసిన ఉత్తర్వులు అందుకున్నానని మీ పత్రికా ముకంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానాయికానికి తెలియ జేయడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. గత 20 సంవత్సరాలుగా వివిధ రంగాలలో ఎన్నో విశిష్ట సేవలను అందించాను. నా సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం నన్ను ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా బోర్డు సభ్యురాలిగా నియమించింది. తెలంగాణ లోని ఉత్పత్తిదారులు, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు ఆహార ధాన్యాల సేకరణ, నిల్వ &



పంపిణీకి సంబంధించిన వివిధ విషయాలపై ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కి సలహా ఇవ్వడానికి కేంద్ర మంత్రిత్వ శాఖచే నియమించబడ్డాను. తెలంగాణ రాష్ట్రానికి రెండు సంవత్సరాలు సేవ చేసే అవకాశం కలిగించిన కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీకి, పార్లమెంట్ సబ్యులకు, రాష్ట్ర స్థాయి అధికారులకు, పెద్దలకు నా కృతజయతలు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నా నైపుణ్యాన్ని అందించడానికి మరియు ఆహార భద్రతను మెరుగుపరచడానికి, తెలంగాణ రాష్ట్రం యొక్క ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఒక లక్ష్యం తో పని చేస్తాను మరియు FCI యొక్క సేకరణ, నిల్వ, పంపిణీ కార్యకలాపాలను తనిఖీ చేసే హక్కు కన్సల్టేటివ్ కమిటీకి ఉంటుంది. నిల్వ చేసిన ఆహార ధాన్యాల నాణ్యత లేదా అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులు అందిన చోట ఏదైనా తగ్గుదలని తనిఖీ చేయడానికి కూడా దీనికి అర్హత ఉంటుంది. తనిఖీ నివేదికలు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆహారం, ప్రజాపంపిణీ, FCI ప్రధాన కార్యాలయానికి మరియు సంబంధిత FCIకి పంపబడతాయి.

## ఏరియా జిఎంకు వినతి పత్రం

- ఏఐటియుసి యూనియన్ ప్రతినిధులు



**జయభేరి, ఇల్లందు సింగరేణి :**

ఇల్లందుఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు (ఏఐటియుసి) వారు జే కే కాలనీ లోని సి.ఇ.అర్ క్లబ్ నందు ఉన్న జిమ్ లోని సమస్యలు, అదేవిధంగా క్లబ్ లో ఉన్నటువంటి కాంక్రీట్ షటిల్ కోర్టుకు బదులుగా సి.ఇ.ఆర్ క్లబ్ వెనుక భాగాన నూతన సింథటిక్ కోర్టును ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. దానికిగాను ఏరియా జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సారయ్య, బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, జిఎం కార్యాలయ సహాయ పిటి కార్యదర్శి కిషోర్, యూనియన్ ప్రతినిధులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.




# ఇక్కడ ఎవరి ఐడియాలజీ వాళ్లది



ఒకరితో ఒకరిని పోల్చి మాట్లాడటం సినిమారంగంలో కామనే. హీరోల విషయంలో అది మరీ కామన్. అందునా ఇద్దరూ రాజకీయపార్టీలు నెలకొల్పిన స్టార్ హీరోలైతే ఇక చెప్పేదేముంది? వారి విజయాలపై అపజయాలపై స్టోరీలే రాసేస్తుంటారు నెటిజన్స్. ముఖ్యంగా సోషల్ మీడియా ఎక్కువయ్యాక ఈ ట్రెండ్ మరీ ఎక్కువైంది. రీసెంట్‌గా అగ్ర నటుడు కమల్‌హాసన్ ఈ అంశంపైనే ప్రశ్నలను ఎదుర్కొన్నారు. వివరాల్లోకెళ్తే.. 'తమిళ వట్రి కళగం' పేరుతో నటుడు విజయ్ ఇటీవలే పార్టీ నెలకొల్పిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలు రానున్న సందర్భంగా సినిమాలకు పూర్తిగా దూరమవుతున్నట్టు విజయ్ ప్రకటించారు. ఈ విషయంపై కమల్‌కి మీడియా నుండి ప్రశ్నలెదురయ్యాయి. సాటి హీరో సినిమాలను వదిలి పూర్తి జీవితం రాజకీయాలకే అంకితం చేస్తుంటే, మీరు రాజకీయ పార్టీ పెట్టి కూడా సినిమాలు చేస్తున్నారు. అనేది? అనేది కమల్‌కి ఎదురైన ప్రశ్న. కమల్ మాట్లాడుతూ 'ముందు విజయ్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నాను. రాజకీయంగా అతడ్ని ప్రోత్సహించిన వారిలో నేనూ ఒకడ్ని. ఈ విషయంపై ఇద్దరం చర్చించుకున్నాం కూడా. రాజకీయాలా? సినిమాలా? అనేది మా వ్యక్తిగతం. ఎవరి ఐడియాలజీ వారిది. నేను చేసినట్టు తను చేయాలని లేదు. తను చేసినట్టు నేను చేయాలని లేదు. ఎవరి సామర్థ్యం వారిది. అద్భుతమైన సాహిత్యం రాసే గీతరచయితలా మమ్మల్ని పాట రాయమంటే అది మాకెలా కుదురుతుంది చెప్పండి. మాకు తెలిసింది మాకు నచ్చినట్టు మేం చేస్తాం. నా వరకూ రాజకీయాల్లో ఉంటూనే సినిమాలు చేస్తాను. ఇది నా శైలి' అంటూ చెప్పుకొచ్చారు కమల్‌హాసన్.



# తెలుగు నేర్చుకుంటున్నా!

నిజంగా జాన్వీకపూర్ లక్కీ హీరోయిన్. తెలుగులో ఎంట్రీ ఇస్తూనే రెండు భారీ సినిమాల్లో కథానాయికగా అవకాశాలను దక్కించుకుంది. ఈ భామ అరంగేట్ర చిత్రం 'దేవర' షూటింగ్ జరుగుతుండగానే.. మరో అగ్ర హీరో రామ్‌చరణ్ సరసన నాయికగా ఛాన్స్ కొట్టేసింది. బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ నటిస్తున్న స్పోర్ట్స్ డ్రామా చిత్రంలో జాన్వీకపూర్‌ను కథానాయికగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ రెండు పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. తెలుగులో భారీ సినిమా అవకాశాలతో జాన్వీకపూర్ చాలా ఆనందంగా ఉందట. తన తల్లి, దివంగత శ్రీదేవిని ఆదరించినట్లుగానే తెలుగు ప్రేక్షకులు తనపై ప్రేమాభిమానాలు చూపిస్తారనే నమ్మకంతో ఉందట. ఈ నేపథ్యంలో తాను తెలుగు భాషలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపింది జాన్వీకపూర్. ఇక నుంచి ఈ రెండు చిత్రాల సెట్స్‌లో తెలుగులోనే కమ్యూనికేట్ చేస్తానని, భవిష్యత్తులో హిందీతో పాటు టాలీవుడ్‌కు సమ ప్రాధాన్యం ఇస్తానని జాన్వీకపూర్ పేర్కొంది.



# దారితప్పిన జీనియస్ ప్రయాణం

'ఒక రాంగ్ ఫిలాసఫీలో ఇరుక్కుపోయి జీవితాన్ని ఇబ్బందులపాలు చేసుకున్న ఓ జీనియస్ కథ 'సిద్ధార్థ్ రాయ్'. అతని ఎమోషన్, అతని ప్రేమ భరించడం కష్టం. ఆకలితోవున్న ఒక నటుడికి ఇంతకంటే మంచి పాత్ర వస్తుందా? అనిపించింది. కథ విన్నాక ఆనందంతో కన్నీళ్లు వచ్చాయి' అన్నాడు హీరో దీపక్ సరోజ్. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'సిద్ధార్థ్‌రాయ్'. తాన్వి కథానాయిక. వి.యశస్వి దర్శకుడు. జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన నిర్మాతలు. నేడు ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అతిథులుగా వచ్చిన కిరణ్ అబ్బవరం, కోనవెంకట్, నక్కిన త్రినాధరావు చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు అందించారు. ఇంకా దీపక్ సరోజ్ మాట్లాడుతూ 'నన్ను నేను నిరూపించుకోటానికే ఈ సినిమా చేశాను. సాంకేతికంగా అద్భుతంగా ఉంటుందీ సినిమా' అని తెలిపారు దీపక్ రాజ్. సినిమాలపై ఉన్న ప్రేమతో ఈ రంగంలోకి వచ్చానని, నా ప్రయాణంలో సహకరించిన అందరికీ ధన్యవాదాలని దర్శకుడు చెప్పారు. ఇంకా హీరోయిన్ తన్వి కూడా మాట్లాడారు.

# పరిధులను పక్కన పెట్టేసింది..

పోటీ ప్రపంచంలో దూసుకుపోవాలంటే కష్టమైనా.. ఇష్టం లేకపోయినా కొన్ని చేయాల్సిందే. సినిమా రంగంలో మరీనూ. కొందరు హీరోయిన్ల విషయంలో ప్రేక్షకుల దృక్కోణం ఒకలా ఉంటుంది. కానీ ఆ హీరోయిన్లే ఒక్కోసారి ఊహించని ట్విస్టులిచ్చి.. మింగుడుపడని షాకులిస్తున్నారు. కూటికోసం కోటి విద్యలు అన్నట్టు. కెరీర్ ప్రారంభం నుంచి డీసెంట్‌గా కనిపించింది కీర్తీసురేశ్. ఇక 'మహానటి' చేసిన తర్వాత ఆమె ఇమేజే మారిపోయింది. దానికితోడు జాతీయ ఉత్తమనటి అనే ట్యాగు. ఈ బరువును పరువుగా మోయడం అంటే కష్టమే. కెరీర్ పల్టీ కొట్టే ప్రమాదం లేకపోలేదు. అందుకు తగ్గట్టే చేసిన లేడీ ఓరియెంటెడ్ సినిమాలన్నీ చేదు అనుభవాలే మిగిల్చాయి. ఇక తప్పేది లేక మహేశ్ 'సర్కారువారిపాట'తో పరిధుల్ని పక్కన పెట్టేసింది. కాస్త గ్లామర్ డోస్ పెంచి యువతరానికి అందాల ట్రీట్ ఇచ్చేసింది. మహానటి ఈ కొత్త అవతారం చూసి షాక్‌కి గురైన ప్రేక్షకులు కూడా లేకపోలేదు. లేటెస్ట్ న్యూస్ ఏంటంటే.. అధర చుంబనానికి కూడా సై అనేసింట ఈ అందాల భామ. కాకపోతే ఆ అదృష్టాన్ని మాత్రం ఉత్తరాది హీరోకి ఇచ్చేసిందట. ఎవరా హీరో అనుకుంటున్నారా? ప్రస్తుతం బాలీవుడ్‌లో 'బేబీ జాన్' అనే సినిమా చేస్తున్నది కీర్తిసురేశ్. ఆ సినిమాలో వరుణ్ ధావన్ హీరో. కథ, సన్నివేశం డిమాండ్ మేరకు ఆ సినిమాలో ముద్దు సన్నివేశం అనివార్యమైందట. దాంతో పాత్ర కోసం వరుణ్‌తో పెదవి ముద్దుకి 'సరే' అనేసిందట కీర్తి. ఏదేమైనా యూత్‌కి ఇదో కొత్త అనుభవం. రేపు ఈ సినిమా సీన్ కోసమే థియేటర్లు ఫుల్ అవుతాయనడంలో అతిశయోక్తి లేదు.





# అందుకే సినిమాలు చేయడం మానేశా..

మీకు అన్షు అంబానీ గుర్తుందా? అదేనండీ నాగార్జున నటించిన మన్మథుడు సినిమా హీరోయిన్! ఇప్పుడు గుర్తొచ్చిందా.. ప్రభాస్ రాఘవేంద్ర మూవీలోనూ నటించింది. అప్పట్లో ఈ బ్యూటీని చూసి యూత్ పిచ్చెక్కిపోయారు. చేసింది రెండు సినిమాలే అయినా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. కానీ ఆ రెండు సినిమాలతోనే ఆమె సినీ ఇండస్ట్రీకి గుడ్ బై చెప్పేసింది. మళ్లీ ఎక్కడా కనిపించకుండా వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ ఇరవై ఏండ్ల తర్వాత ఈమె మీడియా ముందుకొచ్చింది. అప్పుడు అంత సడెన్‌గా ఎందుకు సినిమాలను వదిలేయాల్సి వచ్చిందో కారణాలను వివరించింది. తాను ఇంగ్లండ్‌లో పుట్టి పెరిగినప్పటికీ.. తన పూర్వీకులు భారతీయులేనని అన్షు అంబానీ చెప్పింది. తనకు 16 ఏండ్లు ఉన్న సమయంలో ఇండియాకు వచ్చానని.. అప్పుడే మన్మథుడు సినిమాలో ఆఫర్ వచ్చిందని చెప్పింది. దీంతో తనకు తన కల నిజమైనట్టు అనిపించిందని తెలిపింది. సినిమాల్లో యాక్టివ్ అవ్వాలని అనుకున్నా అని.. కానీ చిన్న వయసు కావడంతో చదువుపై కూడా దృష్టి పెట్టాలని అనుకున్నా అని తెలిపింది. కానీ మంచి అవకాశాలు రావడంతో ఎక్కువ రోజులు సినిమాల్లో ఉండాల్సి వచ్చిందని చెప్పింది. ఇప్పుడంటే పీఆర్ టీమ్‌లు ఉన్నాయని.. కానీ అప్పుడు అన్నీ వాళ్ల నాన్నే చూసుకునే వారని చెప్పింది. దీంతో ఎక్కడికి వెళ్లాలన్నా తన నాన్న పర్మిషన్ తీసుకోవాల్సి వచ్చేదని.. కథలు చెప్పడానికి ఎవరైనా వచ్చినా వాళ్లు ముందుగా నాన్ననే కలవాల్సి వచ్చేది. దీనికితోడు మన్మథుడు సినిమా తర్వాత అన్నీ ఒకే రకమైన పాత్రలు రావడంతో సినిమాలను వదిలేసి వెళ్లానని అన్షు అంబానీ చెప్పింది. 'నేను తెలుగులో నటించిన రెండు సినిమాల్లో సెకండ్ హీరోయిన్‌గానే ఛాన్స్ వచ్చింది. ఆ రెండు సినిమాల్లోనూ నా క్యారెక్టర్ చనిపోతుంది. ఈ సినిమాలు చూసి మరో రెండు మూడు చిత్రాల్లో ఇలాంటి రోల్స్‌నే ఆఫర్ చేశారు. ' అని ఆనాటి పరిస్థితులను అన్షు అంబానీ గుర్తుచేసుకుంది. ఇలా సేమ్ క్యారెక్టర్లు రావడంతో విసిగిపోయానని చెప్పింది. ఒకే తరహా పాత్రల్లో నటించడం కంటే ఖాళీగా ఉన్నది బెటర్ అనిపించి ఇండస్ట్రీని వదిలేసి వెళ్లానని అసలు విషయం చెప్పింది. ఇప్పటికైనా ఇండస్ట్రీలో టాలెంట్‌ను బట్టి క్యారెక్టర్ ఇస్తే బాగుంటుందని డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లకు సూచించింది. ఒక క్యారెక్టర్ బాగా చేశారని ఆ నటులను ఆ ఒక్క క్యారెక్టర్‌కే పరిమితం చేయడం కరెక్ట్ కాదని తెలిపింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com